ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**

**A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026**

# స్వయంకృతం నవల - పాత్ర చిత్రణ

**డాక్టర్ తోట రామకృష్ణ**

**స్కూల్ అసిస్టెంట్, తెలుగు,మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల,పుల్లాయిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా,ఫోన్ 7569518663.**

Article Received: 03/03/2026

Article Accepted: 13/04/2026

Published Online: 15/04/2026

DOI:10.53414/Sahithyatharangini.2025.3213

**ఉపోద్ఘాతం :**

రాయగడ ప్రాంతం నివాసి, ప్రవాస ఆంధ్రుడైన బోగెల ఆనందరావు పట్నాయక్ రాయగడ రచయితల సంఘం (రా.ర.సం) ఏర్పాటులో కీలక పాత్ర వహించి, ఆ సంస్థకు మూడు సంవత్సరాలపాటు అధ్యక్షులుగా పనిచేసి తెలుగు సాహిత్యానికి ఎనలేని క□షి చేశారు. వ□త్తిరీత్యా విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న కాలంలోనే ప్రవ□త్తిగా రచనా రంగాన్ని ఎంచుకోవడం గమనార్హం. తనకున్న తెలుగుభాషపై కల మక్కువను విస్మరించకుండా మూడు కథా సంపుటాలను వెలువరించారు. అవి అమూల్య కానుక, గురుదక్షిణ, ఆనందరావు కథలు, వీటితోపాటు స్వయంక□తం, ఇల్లు నువ్వు కట్టుకో పెళ్లి నేను చేస్తాను వంటి నవలలు తన కలం నుండి వెలువడ్డాయి. నా పరిశోధనా వ్యాసంలో భాగంగా "స్వయంక□తం నవల పాత్ర చిత్రణ" అనే అంశాన్ని తీసుకున్నాను. స్వయంకృతం నవలలోని పాత్రలు మానవ స్వభావాన్ని ప్రతిబింబిస్తాయి. స్త్రీలోలత్వం, వ్యామోహం, క్రోధం, అహంకారాలు వంటి చెడు గుణాలు కలిగిన వ్యక్తుల జీవితం ఏ విధంగా పతనం అవుతుందో స్వయంకృతం నవల మనకు తెలియజేస్తుంది. అంగద్, కీర్తిక, శిరీష్, కు.కు.కు, సైనిక్ పాత్రల చుట్టూ ఈ నవల నడుస్తుంది.

ఆరు పదుల వయస్సులో గౌరవనీయమైన పదవిలో ఉంటూ విద్యార్థులకు మార్గదర్శకుడు అయి చక్కని రాజమార్గంలో నడవకుండా తన వద్దకు ట్యూషన్ కోసం వచ్చిన కీర్తిక అనే అమ్మాయిని ఇష్టపడడం ఆమె చూపిన కపట ప్రేమకు మోసపోయి క్షణికావేశంలో ఆమె ప్రియుడైన విస్మయ్‌ను చంపి జైలుపాలు అవుతాడు. తన స్థాయి ◌VAదాను మరచి అవివేకంలో తీసుకున్న నిర్ణయం అతని జీవితంలో మాయని మచ్చగా మిగిలిపోతుంది. కీర్తిక... ఆమె అందమే తన ఆయుధంగా తనను ఇష్టపడిన అబ్బాయిలను

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఉచ్చులో పడేలా చేసి వారి వద్ద నుండి డబ్బును దోచుకుని విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి అలవాటు పడిపోయిన పాత్రగా చెప్పవచ్చు. కు.కు.కు సాహిత్య సేవల ముసుగులో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుని, సాహిత్య సంస్థకు ఇచ్చిన విరాళాలను తన అకౌంట్లో వేసుకుని అక్రమ ఆస్తులు సంపాదించుకునే పాత్ర. డబ్బుకు లోకం దాసోహం అన్నట్లు తన భార్యను తన బాస్‌కి తార్చే పాత్ర శిరీష్. సైనిక్ ఒక కవి. అది అతని కలం పేరు. పొట్టచేత పట్టుకుని సాహిత్య సంస్థకు అధ్యక్షుడుగా కు.కు.కు

ఉన్న సమయంలో అతని వద్ద చేరుతాడు. అటు సాహిత్యంలో గాని ఇటు సమాజంలోని గాని తన పరపతి పెరిగిపోవాలన్న ఆశతో జీవితం గడుపుతాడు.

**కీలక పదాలు :** మొక్కలు కూడా దుఃఖానికి సంతోషానికి అతీతులు కావు, మౌనం అర్థాంగీకారం, విధి ఆడిన వింత నాటకం, పరోపకారి, వైకుంఠపాళిలో నిచ్చెనలు, చపల చిత్తురాలు, రాచిరంపాన పెట్టడం, కపట ప్రేమ.

**విశ్లేషణ**

**అంగద్**

ఈ నవలలో కథానాయకుడు. శ్రోత్రియ కుటుంబంలో పుట్టి పెరిగిన అంగద్ త్రిబుల్ ఎం.ఏ చేశాడు. యూనివర్సిటీలు పిలిచి ఉద్యోగాలు ఇస్తామన్న కానీ తెలుగువాడుగా ఆంధ్రదేశంలో తన సాటి తెలుగు వారికి తనకు తెలిసిన విద్య చెప్పాలని తాను చదివిన కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు. ఏక సంథాగ్రహి, అపర పాండిత్య ప్రతిభ ఉన్న అంగద్ అనతికాలంలోనే అంచెలంచెలుగా రీడరు, ప్రొఫెసర్‌గా అదే యూనివర్సిటీలో సెటిల్ అయిపోయాడు. చక్కని చుక్కలాంటి భార్య, కొడుకు, కూతురు అతని చిన్న కుటుంబం, చింతలు లేని సంసారం. కూతురికి పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్ళింది, కొడుకు చదువు పూర్తి కావస్తుంది, తనకి షష్టిపూర్తి కావడానికి సంవత్సరం సమయం ఉంది. రోజులలో ఎక్కువ భాగం పుస్తకాలు చదవడం దాన్ని సారాంశాన్ని స్టూడెంట్‌కి చెప్పడం అతని దినచర్య. ఎలాంటి కొంటె కుర్రాడు అయినా అతని లెక్చర్ ముందు మంత్రించిన నాగుపాముల తలాడించ వలసిందే. ప్రొఫెసర్ కాలనీలో సొంత ఇల్లు కట్టుకుని ఇంటి చుట్టూ తోట వేసుకున్నాడు. పూల మొక్కలు, లతలు, క్రోటన్సు అతని స్నేహితులు అతను ఎప్పుడూ తన మనసులో మొక్కల గురించి ఒక భావన ఈ విధంగా ఉంటుంది "మొక్కలు కూడా దుఃఖానికి సంతోషానికి అతీతులు కావు" అందుచేత పూలు కోయడానికి కూడా తన మనసు అంగీకరించేది కాదు. యూనివర్సిటీ, ఇల్లు, తోట, మాత్రమే అతని లోకం. ఎంత గొప్ప మేధావి అయినా పాండిత్యం కలిగిన కానీ మనసులోని ఉద్వేగాలను

అదుపు చేసుకోపోతే వారి జీవితం అతలాకుతలం అవుతుంది. అంగద్ జీవితంలో అదే జరిగింది. ఒకరోజు సాయంత్రం తన భార్య షాపింగ్‌కి, కొడుకు క్రికెట్ ప్రాక్టీస్‌కి వెళ్లారు. ఆరోజు సాయంత్రం మాస్టారు వద్దకు ట్యూషన్ నిమిత్తం కీర్తిక అనే అమ్మాయి వచ్చింది. ఆ అమ్మాయి అందచందాలు అంగద్‌ను కట్టిపడేసాయి. ప్రతిరోజు ప్రతి సాయంకాలం కీర్తిక ట్యూషన్ నిమిత్తం రావడం ఆమెను కూర్చోమని చెప్పి ప్రొఫెసర్ బాత్రూంలోకి వెళ్లి ఫ్రెషప్ అయి వచ్చేవాడు. అదే సమయంలో ఆమె ల్యాండ్‌ఫోన్‌లో వేరొకరితో మాట్లాడటం అంగద్ గమనించలేదు. 60 ఏళ్ల అంగద్ ఆమె అందానికి దాసోహం అయిపోయాడు. కరెంటు పోయిన సమయంలో కీర్తికను కౌగిలించుకుంటాడు. అందుకు ఆమె ఏ మాత్రం నిరాక నిరాకరించలేదు. మౌనం అర్ధాంగికారం అని భావించిన అంగద్ ఆమె ప్రేమను పొందడానికి ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమె తన నుండి దూరం అవ్వడం జీర్ణించుకోలేకపోయాడు. అలా కొన్ని రోజుల తర్వాత కీర్తిక ట్యూషన్‌కి రావడం మానేసింది. అంగద్ మనసంతా ఆమె ఆలోచనలతో నుండి ఉంది. ఒకరోజు ఆమెను చూడటానికి ఇంటికి వెళ్లగా ఆమె వేరొకరితో సన్నిహితంగా ఉండటం చూసి జీర్ణించుకోలేని అంగద్ ఉద్వేగానికి గుర్తై కీర్తికతో ఉన్న విస్మయ్‌ని చంపేస్తాడు. కీర్తిక వాళ్ళిద్దరూ తనకు తెలియనట్లు పోలీసు వారికి తెలియజేస్తుంది. ఫలితం అంగద్  జైలు పాలయ్యాడు.

విధి ఆడిన వింత నాటకంలో తాను ఒక బొమ్మ మాత్రమే నిన్నటి వరకు ప్రొఫెసర్ అంగద్‌గా నీరాజనాలు అందుకునే తను ఈరోజు అనామకుడిగా సెల్లో అద్దాకులతో ఆ నిద్రతో ఉంటాడని కలలో కూడా ఊహించి ఉండడు. అంగద్ వృత్తిరీత్యా ప్రొఫెసర్. ప్రవృత్తి రీత్యా పరోపకారి తనకు తెలిసిన విద్య నలుగురికి నేర్పడం అతని హాబీ.

60 ఏళ్లు వచ్చినా, జీవితంలో డక్కా, ముక్కీలు తిన్నా, ఉద్యోగపర్వంలో రాజకీయాలు ఎదుర్కొన్న తనకు ఎక్కడా ఓటమి ఎదురవ్వలేదు. కానీ ఒక ఆడపిల్ల కోసం తనలాంటి మేధావి బలి పశువు అవడం విధి ఆడించిన నాటకం. జీవితం అనే వైకుంఠపాళీలో నిచ్చెనులు అధిగమిస్తూ చరమాంకంకి చేరిపోతూ పెద్దపాము నోటిలో పడడం... అంగద్‌కి నవ్వూ, ఏడుపు రెండు కలగలుపుగా వచ్చాయి. అందుకే శాస్త్రాలను ఘోషిస్తున్నాయి పర స్త్రీ వ్యామోహం పనికిరాదని. రాజులు, నవాబులు ఎంతమందో ఈ బలహీనతకి బలి అయ్యారని చరిత్ర చెప్తోంది. ఎన్ని శాస్త్రాలు మధించాడు. ఎన్ని గ్రంథాలు తిరగవేసిన గాని, అజ్ఞానం అతనిని కమ్మి వేసింది. ఏళ్ల తరబడి చేసిన తపస్సు ఒక ముద్దుతో మూలబడింది. జైలర్ అమృతరావు సహకారంతో కీర్తి వాంగ్మూలంతో.. అంగద్  నిరాపరాధని కోర్టు తీర్పిచ్చింది.

**కీర్తిక**

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

చపల చిత్తురాలు. మగ పిల్లలు తన వెనుకబడి ఆరాధిస్తే ఆమెకు ఆనందం. తన అందం మీద ఆమెకు అచంచల విశ్వాసం. అలా ఆమె ఉచ్చులో పడ్డాడు విస్మయ్. ఎప్పుడైనా డబ్బు గాని, గిఫ్ట్ గాని అవసరం పడితే అంగద్ ఇంటికి వచ్చి విస్మయ్‌కి ఫోన్ చేసేది. భవిష్యత్తులో ఏదైనా గొడవ జరిగినట్లయితే తన ఇరుక్కోకుండా తన సెల్ నుంచి చేసేది కాదు. కానీ ఖర్చు లేకుండా కాగల కార్యం టెలిఫోన్ చేసేది. ప్రేమకోసం వలలో పడిన పిచ్చోడి నుండి బాగా దోచుకునేది కీర్తిక. ట్యూషన్ నిమిత్తం ప్రొఫెసర్ అంగద్ ఇంటికి వచ్చి తను అనుకున్న కార్యాన్ని చేసుకుని వెళ్ళేది అది గ్రహించని అంగద్ ఆమె చూపిన కపట ప్రేమ నాటకంలో పావుగా వాడుకోబడతాడు. విస్మయ్‌తో ఏకాంతంగా ఉన్న సమయంలో.. ప్రొఫెసర్ అంగద్‌తో జరిగిన గొడవలో విస్మయ్ చనిపోతాడు. ఆమె చాకచక్యంగా వారు ఎవరో తనకు తెలియదని పోలీసులు నుండి తప్పించుకుంటుంది.

కీర్తిక ఇచ్చిన వాంగ్మూలంతో బయటకు వచ్చిన ప్రొఫెసర్ అంగద్ స్థాపించిన 'ఆశ్రయ' సంస్థకు చైర్మన్‌గా నియమించబడుతుంది.

**శిరీష్**

కీర్తిక విస్మయ్‌తో అఫైర్, తన కారణంగా ప్రొఫెసర్ అంగద్ జైలుకు వెళ్లిన తర్వాత చాలాకాలానికి శిరీష్‌తో వివాహం జరుగుతుంది. ఈ వివాహానికి ముందు కీర్తిక ఒక సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసర్‌తో వివాహం జరిగిన విషయం శిరీష్‌కు తెలియదు. అత్తకు కీర్తిక గతం తెలిసినప్పటి నుంచి కోడలని రాచి రంపాన పెట్టడం మానసికంగా శారీరకంగా బాధలు పెట్టడంతో కీర్తిక కన్నవారింటికి చేరింది. చచ్చినా కాపురానికి వెళ్ళనని భీష్మించుకు కూర్చుంది. శిరీష్‌తో వివాహం జరిగిన తరువాత ఉగాండా దేశం వెళ్ళిపోతుంది. శిరీష్ సరదా అయిన మనిషి అన్ని రకాల సరదాలు ఉన్నాయి. శోభనం నాడే కీర్తికతో..

చీర కట్టుకున్నావు చిలకలాగున్నావు

రైక తొడుగుకొని రంభ లాగా ఉన్నావు

బొట్టు పెట్టుకుని బొమ్మ లాగా ఉన్నావు

శ్రీకాకుళం యాసలో పాడాడు. కీర్తిక నవ్వుకుంది. శిరీష్ రకరకాల జోకులు చెప్పి పుట్టింటి మీద ధ్యాస మరిపించేశాడు. ఆ తర్వాత తెలిసింది అతని వింత ప్రవర్తన ఎక్కువసార్లు పార్టీలకని వెళ్లి చిత్తుగా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

తాగేవాడు. శిరీష్ తాగితే అతనిలోనే మరో మనిషి బయటకు వస్తాడు. పడక మీద కీర్తికని నీకు ఎలా అయితే సుఖపడతావు. స్వర్గపు అంచులు చూస్తావు అని ప్రశ్నించేవాడు ఆమెకు సిగ్గుతో మాటలు వచ్చేవి కావు.

"నీ మొదటి మొగుడితో ఇదేనా నీ వరుస?"అని హఠాత్తుగా అడిగేసరికి బిక్క సచ్చిపోయేది, ఏడ్చేది. ఆమె ఏడుస్తుంటే శిరీష్ అపరిమిత ఆనందం పడేవాడు. అడ్డు చెప్పిన రాక్షస రీతిలో ఆనందాన్ని జుర్రుకునే శాడిస్ట్ మొగుడు శిరీష్. అవసరమైతే ఆమె ముందు సాష్టాంగ దండ ప్రణామం చేసి రెండు చేతులతో రెండు చెవులు పట్టుకుని గుంజీలు తీసేవాడు. అతను క్యారెక్టర్ ఏమిటో అస్సలు అర్థమయ్యేది కాదు కీర్తికకు.

పెళ్లిరోజున ఉగాండా దేశపు సముద్రపు ఒడ్డున తీసుకుని వెళ్లి డబ్బు కోసం కట్టుకున్న తన భార్యను తన బాసుకి అప్పజెప్పడానికి సిద్ధపడిన మనస్తత్వం శిరీష్‌ది.

**కు.కు.కు.**

పూర్తి పేరు కుళ్ళుదగ్గుల కుంతీ కుమార్. కుకుకు సీనియర్ లాయర్ పూర్వ ఆస్థి ఉంది కాబట్టి కేసులు లేకపోయినా చింతలేదు. ఇంట్లో ఖాళీగా కూచుంటే ఆ బోరు దక్కదని కోర్టుకి ప్రతిరోజు వచ్చేస్తాడు. అప్పనంగా వచ్చే టీలకు, టిఫిన్లకు డోకా లేదు. వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు శిష్యుడొకడు స్కూటర్ మీద లిఫ్ట్ ఇస్తుంటాడు. కాబట్టి ఆటో, రిక్షా చార్జీలు మిగులు. కుకుకు నీ 'రెనా' అంటుంటారు కొంతమంది. అతనికి రెండు నాలుకలు. మనిషి ముందు ఒక మాట వెనుక ఒక మాట అంటుంటాడు. దురదృష్ట జాతకుడు ఎప్పుడు అపజయాల పరమంలో పయనిస్తూ ఉంటాడు. లైన్స్ క్లబ్‌లో సంవత్సరాల తరబడి సభ్యుడిగా ఉండి, ఆఖరికి ప్రెసిడెంట్ కాలేకపోయాడు. కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎలక్షన్లో ఓటమి చవి చూశాడు. ఆఖరికి బారు అసోసియేషన్ ఎన్నికలలో నిన్న మొన్నటి కుర్ర లాయరు చేత ఓటమి ఎదుర్కొన్నాడు. అంగద్ స్థాపించిన సాహితీ సంస్థకు అధ్యక్షుడు అవుతాడు. అంతకుముందు అంగద్ సారథ్యంలో సాగిన సాహిత్య సంస్థలో సరస్వతీ దేవి కాలికి గజ్జలు కట్టి నర్తించేది. పై ఊరిలో కవులు రచయితలు, వక్తలు వచ్చి సభలో పాల్గొని సభకులను అలరింప చేసేవారు. మంచి రచనలు, సావనీర్‌లు మొదలైనవి ఉండేవి. కానీ కుకుకు పుణ్యమా అని తులసి వనంలో గంజాయి మొక్కల్లా స్వార్థం, రాజకీయాలు చోటుచేసుకున్నాయి. సాహితీ సంస్థ రెండు ముక్కలైంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

వార్షికోత్సవంలో ఇచ్చే బహుమతుల్లో చిలక్కొట్టుడు ఉండేది. ఫంక్షన్‌కి వచ్చే గౌరవ అతిథులకు బహుకరించే శాలువాలు, మెమొంటోలు, లోకల్ షాపుల్లో ఉచితంగా కొట్టుకొచ్చి వాటిని కొన్నట్లు లెక్కలు చూపించేవాడు కుకుకు. పట్టణానికి దగ్గరలో ఉన్న పారిశ్రామిక వేత్తలకు సహాయ సహకారాలు అర్థించినప్పుడు ముందుగా తన ఆధ్వర్యంలో నడిచే టెంపుల్ ట్రస్ట్‌కి ధన రూపేనా గాని, వస్తు రూపేనా గాని సహాయం చేయమని అడిగేవాడు. తర్వాత సంస్థ గురించి అడిగేవాడు అందుకు కారు అద్దెకి తీసుకుని వెళ్లేవాడు. ఖర్చు సాహితీ సంస్థది, లబ్ధి అతని టెంపుల్ ట్రస్ట్‌కి. అలానే వార్షికోత్సవానికి మంత్రిని పిలిచి ఘనంగా సత్కరించేవాడు. అందులో పౌరసరఫరాల మంత్రి కంపల్సరీగా ఉండేవాడు. తమ ఉమ్మడి ఆస్తులు రైస్ మిల్లులు, బంకులు, కిరసనాయులు, డిపోలు ఉన్నాయి. అవన్నీ పౌరసరఫరాల విభాగం కింద వచ్చేవి. లోకల్ సివిల్ సప్లై ఆఫీసులకు తను చెప్పు చేతల్లో ఉంచుకునేందుకు ఈ యంత్రం రచించేవాడు. మంత్రి గారికి ఘన సన్మానం చేయాలంటూ మిగతా మిల్లర్‌ల నుండి దండిగా డబ్బు వసూలు చేసేవాడు కుకుకు.

సైనిక్

సైనిక్ ఒక కవి. అది అతని కలం పేరు. పొట్ట చేత పట్టుకుని ఆ ఊరికి వచ్చి ఉద్యోగం సంపాదించుకొని స్థిరపడ్డ సైనిక్‌కి అటు సాహిత్యంలో గాని ఇటు నగరంలో గాని తన పరపతి పెరగాలని ప్రగాఢమైన కోరిక. అతని బలహీనత కనిపెట్టి కుకుకు అతన్ని దువ్వడం మొదలుపెట్టాడు. సాహితీ సంస్థ పగ్గాలు కుకుకు చేతికి వచ్చాయి. ప్రతి మీటింగులో విలేకరిని పిలిచి అధ్యక్షుడిగా తన ఘనతను చాటించుకునే వాడు కొందరు పత్రిక విలేకరులు అల్ప సంతోషులు. వెండికలాలు, లెదరు బ్యాగులు అందుకుని ఫోటోలతో పాటు కుకుకుని పొగిడ పత్రికల్లో రాసేవారు. అటువంటి వారిలో సైనిక్ ఒకరు. ఇతను కుకుకుకి నమ్మిన బంటుగా ఉంటూ పదివేల రూపాయలు అప్పు తీసుకుని ఇవ్వకుండా ఊరు వదిలి వెళ్ళిపోతాడు. ఒకనాడు సాహితీ సంస్థ మీటింగులో ఉద్వేగ భరితంగా కవిత చదువుతున్నప్పుడు ఉన్నట్టుండి అతని దృష్టి కుకుకు మీద మళ్లింది. గురుడు కునుకు తీస్తున్నాడో, మేల్కొని ఉన్నాడో తెలియడం లేదు. కవిత చదవడం కొనసాగించాడు సైనిక్. దీర్ఘ కవిత... ఆ సమయంలో శ్రీమతి సైనిక్ ముందు వరుసలో కూర్చుంది. ఆవిడ పైట స్థానభ్రంశం చెంది ఉంది సైనిక్‌కి ఒళ్ళు మండిపోయింది. అతనిలో అంతర్గతంగా అప్పటికప్పుడే దాగి ఉన్న మరో మనిషి లేచాడు.

అప్పటికప్పుడే ఆశువుగా కవిత ఒకటి చెప్పడం ఆరంభించాడు.

ఓరోరి ముసలి నక్కా! ఓహో గజ్జి కుక్కా!

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కన్నులు చారెడు బల్ భళే బాలి బారెడు

బుద్ధి చూడగా పిడికెడు నీవయసుకితగదు

కుళ్ళుదగ్గుల కుంతీకుమారా!

అధ్యక్షులు వారు కంగుతిన్నారు ఉరుములు మంగళం మీద పడ్డట్లు అర్చకుడు తన మీద దండయాత్ర చేస్తున్నారు. దానితో నీవెంత అంటే నీవెంత అని అరుచుకున్నారు. కొట్టుకోవడం ఒకటే తరువాయి సభ్యులు వాళ్ళిద్దరిని విడదీసి ఒక మార్గంలో పంపించేశారు వెళుతూ వెళుతూ సైనిక్ కుకుకుని చాలెంజ్ చేశాడు.

"నీవు చేసిన అకృత్యాలు బయట పెడతాను. నీ బ్రతుకు బండలు చెయ్యకపోతే నా పేరు సైనిక్కే కాదు" అని సవాలు విసురుతాడు.

**ముగింపు :**

మనసులో కలిగే ఉద్వేగాలను అదుపులో ఉంచుకోకపోతే క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీవితాన్ని ఏ విధంగా అంధకారంలోకి నెట్టి వేస్తాయో అంగద్ పాత్ర ద్వారా మనకు తెలుస్తుంది. విలాస వంతమైన జీవితానికి అలవాటపడి అక్రమ సంబంధాలు ఏర్పరచుకుని తన జీవితాన్ని నాశనం చేసుకున్న పాత్ర కీర్తిక. సాహిత్య సేవ ముసుగులో తన స్వాలాభాన్ని చూసుకున్న వ్యక్తి కు.కు.కు. కట్టుకున్న భార్యని డబ్బు కోసం తన బాసుకి తార్చడం దుష్ట గుణం కలిగిన పాత్ర శిరీష్. కవిగా తన పేరు దశదిశలా వ్యాపించాలని పరితపించే పాత్ర సైనిక్‌ది.

ఈ విధంగా "స్వయంకృతం నవల - పాత్ర చిత్రణ" పరిశోధన అంశంలో భాగంగా వివిధ పాత్రల మధ్య జరిగే మానసిక సంఘర్షణను విశ్లేషించుటకు ప్రయత్నించితిని.

**ఆధార గ్రంథాలు :**

స్వయంకృతం నవల - ఆనందరావు పట్నాయక్. ముద్రణ : చిత్ర (సకుటుంబ సచిత్ర మాసపత్రిక) 2010 ఏప్రియల్.